# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 190. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.13.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## సుప్రీం తీర్పుతో 10 చట్టాలకు గెజిట్

చెన్నై:అమృత్ తెలంగాణ: తమిళనాడు ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఆత్మస్థైర్యంతో గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండానే పది చట్టాలను గెజిట్‌లో నోటిఫై చేసింది.ఇలా చేయడం దేశచరిత్రలో ఇదే తొలిసారి. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తమిళనాడు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది.ఈ చట్టాలనుగతంలో రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆమోదం తెలపకపోవడంతో ప్రత్యేక సమావేశంలో వాటిని తిరిగి ఆమోదించారు.ఆ తరువాత రాష్ట్రపతికి గవర్నర్ పంపించారు. అసెంబ్లీ తిరిగి ఆమోదించిన బిల్లులను తప్పుగా రాష్ట్రపతికి పంపడంపై సుప్రీం విచారణ జరిపి, ఈ నెల 8న కీలక తీర్పు ఇచ్చింది.అసెంబ్లీ తిరిగి ఆమోదించిన బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన2023 నవంబర్18నఆబిల్లులు ఆమోదం పొందినట్టుగా పరిగణించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన చట్టాల్లో చాలా చట్టాలు ప్రభుత్వ ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాలలోవైస్‌ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించినవి.సుప్రీంకోర్టు తీర్పుతో చట్టాలు ఆమోదం పొందడంతో సిఎం స్టాలిన్ హర్షం వ్యక్తం చేశారు.

## పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ చట్టాన్ని అమలు చేయం : మమతా బెనర్జీ

కోల్‌కతా :అమృత్ తెలంగాణ: వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లో నిన్న, ఈరోజు నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ వక్ఫ్ చట్టాన్ని పశ్చిమబెంగాల్‌లో అమలు చేయమని చెప్పారు. వక్ఫ్ చట్టాన్ని కేంద్రమే రూపొందించిందని, దీనికి సమాధానాలు కేంద్రమే ఇస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మత విద్వేషాలకు పాల్పడవద్దని, ప్రతి ఒక్కరి జీవితం ఎంతో విలువైనదని, రాజకీయాల కోసం అల్లర్లు సృష్టించవద్దని, అందరూ శాంతియుతంగా ఉండాలని, ఆ రాష్ట్ర ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.కాగా, ఆ రాష్ట్రంలో పలు జిల్లాల్లో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ పరగనాస్, హుగ్లీ జిల్లాల్లో ఆందోళనలు చేపట్టారు. నిరసనకారులు రైళ్లపై రాళ్లు రువ్వారు, పలు వాహనాలకు నిప్పుపెట్టారు.

# బలంగా బస్సును ఢీ కొట్టిన లారీ

**లారీ బస్సు డ్రైవర్లు క్యాబిన్ లో ఇరుక్కొని మమ్ములను బతికించండి అంటూ ఆర్తనాదాలు....**

**పోలీసుల యువకుల చొరవతో సజీవంగా బయటపడ్డ డ్రైవర్లు...**

**వైద్యం పొందుతూ లారీ డ్రైవర్ మృతి,....**

**ఆర్టీసీ బస్సులో ఉన్న 28 మంది ప్రయాణికులకు గాయాలు,...**

**పోలీసులకు సహకరించిన యువకులు వారి చొరవ అభినందనీయం.....**



లారీ క్యాబిన్లో ప్రమాదవశాత్తు ఇరుక్కుపోయిన లారీ డ్రైవర్ను బయటకు తీస్తున్న పోలీసులు యువకులు



జెసిబి సాయంతో లారీ క్యాబిన్లో ఇరుక్కున్న డ్రైవర్ను తీస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 12 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని తురాటి ఎక్స్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ, పోలీసులు అక్కడున్నవారు తెలిపిన వివరాల ప్రకారం రాజుర, నుండి నిర్మల్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును నిర్మల్, నుండి భైంసా వైపు వెళ్తున్న మార్బుల్ కెమికల్స్ తీసుకెళ్తున్న లారీ కృష్ణ జిల్లా నుండి గుజరాత్ కు వెళ్తున్న కంచికచర్ల గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ గజ్జల శ్రీను, అతివేగంతో జాగ్రత్తగా లారీని నడుపుతూ వాహనాలను ఓవర్టేక్ చేయడంతో ఈ ప్రమాదం జరిగిందని చూసినవారు తెలిపారు లారీ బస్సు డ్రైవర్లు ఇద్దరు స్టీరింగ్ లో ఇరుక్కుపోవడంతో అక్కడున్నవారు ఆర్టిసి డ్రైవర్ లతీప్, ను సురక్షితంగా బయటకు తీసి గాయాలైన ప్రయాణికులతో అంబులెన్స్ లో నిర్మల్ ఏరియా హాస్పిటల్ లకు తరలించడం జరిగింది లారీ డ్రైవర్ లారీ క్యాబిన్ లో ఇరుకపోవడంతో దాదాపు ఒక్క గంట లారీ క్యాబిన్లో నుంచి తీయడానికి ఎస్సై సాయి కిరణ్, ఆధ్వర్యంలో పోలీసులు అక్కడున్న యువకులు శ్రమించి జెసిబి సాయంతో బయటకు తీసి వెంటనే అంబులెన్స్ లో నిర్మల్ ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగింది గంటసేపు లారీ క్యాబిన్లో డ్రైవర్ ఇరుక్కొని నన్ను బతికించండి నన్ను కాపాడండి అంటూ రెండు చేతులు జోడిస్తూ అందర్నీ వేడుకుంటూ కన్నీటి పర్వతమైన తీరు అక్కడ ఉన్న వారిని కలిసి వేసింది జీవితము ఎప్పుడు ఎటువైపు మలుపు తిరుగుతుందో చావు ఏ రూపంలో వస్తుందో తెలియదు కానీ చావు నుంచి బయటపడ్డాడు అని అందరూ అక్కడ ఉన్నవారు చూసినవారు అనుకున్నారు కానీ అప్పటికే రక్తస్రావం ఎక్కువ కావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతూ మృతి చెందడం జరిగింది పోలీసుల చొరవతో యువకుల పట్టుదలతో గాయాలైన వారిని అంబులెన్స్ లో వెనువెంటనే తరలించడంతో గాయాలైన వారు వైద్యం పొందుతూ కోలుకుంటున్నారు గాయలైన వారి కుటుంబ సభ్యులుకు ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో పెద్ద గండమే తప్పింది, ఒక లారీ డ్రైవర్ మృతి చెందడం మిన మిగతా వారు సురక్షితంగా బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు 61వ జాతీయ రహదారి పూర్తిగా ప్రమాదానికి గురైన వాహనాలతో జామ్ కావడంతో ప్రయాణికులు



సంఘటన స్థలంలో అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా

దాదాపు రెండు గంటలు ఇబ్బందులు పడ్డారు ఒక కేసు విషయంలో అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, భైంసా వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరగడంతో సంఘటన స్థలంలో భైంసా ఏఎస్పి , అవినాష్ కుమార్, రూరల్ సీఐ కృష్ణ, , దగ్గరుండి తమా సిబ్బందితో ప్రమాదానికి గురైన వాహనాలను రోడ్డుపై నుండి క్రేన్ల సాయంతో వాటిని తరలించడం జరిగింది రోడ్డుపై ఎటువంటి ట్రాఫిక్ జామ్ కాకుండా రోడ్డుపై వెళ్లే వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా సమయమనంతో సమస్యను పరిష్కరించడం జరిగింది పోలీసుల శ్రమను చూసి ప్రజలు శభాష్ పోలీసులు అంటే ఇలా ఉండాలి అంటూ అభినందిస్తున్నారు

# 400 ఎకరాలు ఎవరికి తాకట్టు పెట్టారు?



హైదరాబాద్, ఏప్రిల్ 12 అమృత్ తెలంగాణ: 'కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను తాకట్టుపెట్టి రుణం పొందినట్టు.. అసెంబ్లీ సాక్షిగా మేం అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది? మరి ఇప్పుడు ఐసీఐసీఐ బ్యాంకు మాత్రం తాము తనఖా పెట్టుకోలేదని చెప్తున్నది. ఇందులో ఏది వాస్తవం? అసలు ఈ భూములను ఎవరికి తాకట్టుపెట్టారు? అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తాకట్టు పెట్టారా? అని శనివారం ఎక్స్ వేదికగా నిలదీశారు.ఇందులో దాగి ఉన్న చీకటి కోణం ఏంటి?అని ప్రశ్నించారు.ఈ వ్యవహారంపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మహనీయుల మాసం ఏప్రిల్



అమృత్ తెలంగాణ: ఈ దేశంలో కొన్ని వేల సంవత్సరాలుగా సామాజిక వివక్షను ఎదుర్కొంటూ, ఆర్థిక దోపిడీకి గురవుతున్నవారు అణగారిన వర్గాలే. ఈ నేపథ్యంలో అణగారిన వర్గాలు, మహిళపై చిన్నచూపు చూస్తున్న సమాజంపై కొందరు సంఘసంస్కర్తలు శంఖం పూరించారు. యాదృచ్ఛికంగా వారిలో చాలామంది జయంతులు, వర్ధంతులు ఏప్రిల్‌లోనే ఉండటం విశేషం.

ఏప్రిల్ 3న శివాజీ వర్ధంతి, ఏప్రిల్ 5న బాపు జగ్జీవన్‌రామ్ జయంతి, ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 13న బీపీ మండల్ వర్ధంతి, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి, ఏప్రిల్ 16న కందుకూరి వీరేశలింగం జయంతి, ఏప్రిల్ 18న దొండో కేశవ్ కార్వే జయంతి, ఏప్రిల్ 23న విఠల్ రాంజీ షిండే జయంతి, ఏప్రిల్ 26న బాబా ఆమ్టే జయంతి. ఇలా ఈ మాసాంతం సంఘ సంస్కరణ కోసం పాటుపడిన మహనీయుల జయంతో, వర్ధంతో జరుపుకుంటూ వారి సేవలను స్మరించుకుందాం.

క్షత్రియులే కాదు, అణగారిన వర్గాలు కూడా రాజ్యాధికారాన్ని చేపట్టి రాజ్యాలను ఏర్పాటు చేయగలరని నిరూపించిన యోధుడు శివాజీ. తరతరాలుగా సామాజిక వివక్షకు గురవుతున్నవారి పక్షాన పూలే పోరాడారు. ఒకవైపు అక్షర జ్ఞానం నేర్పుతూనే మరోవైపు సామాజిక పరివర్తనకు నడుంకట్టి వేల ఏండ్లుగా వస్తున్న దురాచారాలను పెకిలించారు.

పూలే మరణించిన ఏడాది తర్వాత 1891 ఏప్రిల్ 14 మరో సామాజిక విప్లవ యోధుడు అంబేద్కర్ జన్మించారు. సామాజిక వివక్షతోపాటు, ఆర్థిక దోపిడీ, రాజకీయ అసమానతలపై ఆయన పోరు సలిపారు. స్వాతంత్ర్య భారతదేశంలో 'నా జాతుల స్థానం ఏమిట'ని ప్రశ్నించారు. రాజ్యాధికారంలో ప్రాతినిధ్యం లేని జాతులు అంతరిస్తాయని పేర్కొంటూ రాజకీయ చైతన్యం కోసం పోరాడారు. తరతరాలుగా దోపిడీకి గురైన వర్గాలకు రాజ్యాంగ రక్షణ కల్పించారు. ఇతర వెనకబడిన తరగతులకు కూడా రాజ్యాంగ హక్కులు ఉండాలని 340 లాంటి ఆర్టికల్స్‌ను రాజ్యాంగంలో పొందుపరిచారు.

పూలే, అంబేద్కర్ లాగానే మరో సామాజిక యోధుడు బీపీ మండల్. ఉన్నత ఉద్యోగాన్ని కాదని వెనుకబడిన వర్గాల కోసం రాజకీయ పోరాటం నడిపారు. రామ్ మనోహర్ లోహియా ప్రేరణతో సంయుక్త సోషలిస్ట్ పార్టీలో చేరి, ఆరోగ్యశాఖ మంత్రిగా సేవలందించారు. 1967 షోషిత్ దళ్ పార్టీని స్థాపించి, బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. సీఎంగా, ఎంపీగా సేవలందించినప్పటికీ రెండో ఓబీసీ కమిషన్ చైర్మన్‌గానే ఆయన గుర్తింపు పొందారు. ఇతర వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా ప్రయోజనాల కోసం బీసీ కమిషన్ చైర్మన్‌గా40సిఫారసులను కేంద్ర ప్రభుత్వానికి అందించారు.వీపీసింగ్ హయాంలో విద్యా, ఉద్యోగాల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు అమలయ్యేలా చేశారు. సామాజిక సంస్కరణల కోసం పాటుపడిన ఎందరో మహనీయుల జయంతులు, వర్ధంతులు ఈ నెలలోనే ఉన్నాయి. అందుకే ఇది మహనీయుల మాసం.

# ఏడాదంతా రజతోత్సవ సంబురం

కరీంనగర్, ఏప్రిల్ 12 అమృత్ తెలంగాణ:: బీఆర్ఎస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ఏడాదంతా రజతోత్సవ సంబురాలు నిర్వహిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఈ ఏడాది తమ పార్టీకి చాలా కీలకమైన సంవత్సరం కాబోతున్నదని, తమ పార్టీకి 24 ఏండ్లు నిండి 25వ ఏట అడుగు పెట్టడం అంటే సామాన్యమైన విషయం కాదని అన్నారు. పార్టీ ఆవిర్భావంలో ఎన్నో అవమానాలు, శాపనార్థాలు ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. పదవుల కోసం పార్టీ పెట్టారని అన్నారని, కేసీఆర్, ఆయనతో నడిచిన సహచరులు ఎన్నో అడ్డమైన మాటలు పడాల్సి వచ్చిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో పార్టీలు పుట్టాయని, అనతి కాలంలోనే కనుమరుగయ్యాయని, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ తెలుగు దేశమని, తెలంగాణ అస్థిత్వాన్ని, తెలంగాణ భాష, యాస, సంస్కృతిని చాటుతూ కేసీఆర్ నాయకత్వంలో ఏర్పడిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిగా ఏర్పడిన ఈ పార్టీ ఇప్పుడు భారత రాష్ట్ర సమితిగా మారవచ్చుగానీ, జెండా మారలేదని, ఎజెండా మార లేదని, నాయకుడు మారలేదని, గుర్తు కూడా మారలేదని చెప్పారు. తెలంగాణ ఇంటి పార్టీగా, మన పార్టీగా బీఆర్ఎస్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిందన్నారు. ప్రతి సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్నట్లుగానే 25 ఏండ్లు నిండుతున్న సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఎల్కతుర్తిలో రజతోత్సవ వేడుకలు నిర్వహించుకోబోతున్నామని తెలిపారు. సభకు వచ్చేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రతి ఊరి నుంచి, కార్యకర్తల నుంచి విపరీతమైన ఒత్తిడి ఉందని, దాదాపు 60 లక్షల సభ్యత్వం ఉన్న పార్టీ తమదని, ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే లక్షలాది మందితో సభ నిర్వహిస్తామనే విశ్వాసం తమకు కలుగుతోందని ధీమా వ్యక్తం చేశారు.

మే నెలలో సభత్వ నమోదు

ఏడాది పాటు బీఆర్ఎస్ రజతోత్సవ సంబురాలను నిర్వహించబోతున్నామని, ఈ సందర్భంగా ఉద్యమంలో పాల్గొన్న వారిని ఒక్కతాటిపైకి తేవడం, ఉద్యమ సమయంలో జరిగిన వివిధ కార్యకలాపాలు ప్రజలకు గుర్తు చేసేందుకు కొన్ని



కార్యక్రమాలను తీసుకుంటున్నామని కేటీఆర్ తెలిపారు. సభ తర్వాత మే నెలలో పార్టీ సభ్యత్వ నమోదు తిరిగి ప్రారంభిస్తున్నామని, ఈసారి పుస్తకాలు కాకుండా యాప్ ద్వారా డిజిటల్ సభ్యత్వ నమోదు చేయబోతున్నామని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదైన తర్వాత దసరాలోగా గ్రామ, పట్టణ, వార్డు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఎన్నికలు నిర్వహించబోతున్నామన్నారు. ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్ష పదవికి కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక నిర్వహించబోతున్నామని తెలిపారు. అన్ని జిల్లాల్లో ఉన్న పార్టీ కార్యాలయాల నుంచే ఇక ముందు కార్యకలాపాలు నిర్వహించబోతున్నామన్నారు.

అలాగే, ప్రతి నియోజకవర్గానికి సుశిక్షితులైన 500 మందిని ఎంపిక చేసి పూర్తి స్థాయిలో శిక్షణ ఇస్తామని అన్నారు. పదకొండేళ్లుగా బీజేపీ చేస్తున్న అరాచకం, గత 16 నెలలుగా కాంగ్రెస్ చేస్తున్న దుర్మార్గ పాలనపై ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు. ఉద్యమ పార్టీగా బీఆర్ఎస్ సాధించిన విజయాలు, రాష్ట్రాన్ని సాధించిన వైనంపైనా, అందుకు చేసిన పోరాటాలు, త్యాగాలపైనా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.

# వాతావరణశాఖ కీలక అప్‌డేట్..

## తెలంగాణలో మూడురోజులు వానలేనట..!



అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో వైపు ఎండలు దంచికొడుతున్నాయి. ఎండలు పెరుగుతుండడంతో జనం వేడికి అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక అప్‌డేట్‌ని అందించింది. తెలంగాణలో రాగల మూడురోజులు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోని అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని.. సగటున సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించిందని పేర్కొంది. పశ్చిమ రాజస్థాన్ నుంచి విదర్భ వరకు ఉన్న ద్రోణి ప్రస్తుతం పశ్చిమ రాజస్థాన్ నుంచి తూర్పు రాజస్థాన్ మీదుగా కోస్తాంధ్ర వరకు కొనసాగుతోందని, ఉపరితల ఆవర్తనం వాయువ్య మధ్యప్రదేశ్–విదర్భ మీదుగా సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పింది. ఎగువ ఉపరితల ఆవర్తం నుంచి ఒక ద్రోణి ఉప హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కీం, పరిసర ప్రాంత్రాల మీదుగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతుందని పేర్కొంది.

ఇదిలా ఉండగా.. రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. అలాగే, శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తాయని హెచ్చరించింది. 13న మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. 14న భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# నూతన ఆలయా ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తా - ఆడే గజేందర్



ఆడే గజేందర్ మాట్లాడుతున్న దృశ్యం

అమృత్ తెలంగాణ : న్యూస్ పట్నాపూర్ గ్రామంలో హనుమాన్ నూతన విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో నూతన హనుమాన్ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి అదిలాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు గారితో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు కమిటీ సభ్యులు నూతన ఆలయానికి ప్రహరి గోడ నిర్మించి ఇవ్వాలని ఆడే గజేందర్ కోరగా వారు వెంటనే స్పందించి ఖచ్చితంగా ప్రహరి గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని ఈ సందర్భంగా తెలిపారు బోథ్ నియోజకవర్గంలోని ఆలయాలకి కృషి చేస్తా అని తెలిపారు వారి వెంట బోథ్ వ్యవసాయ శాఖ అధ్యక్షులు బొడ్డు గంగారెడ్డి PACS డైరెక్టర్లు గొర్లరాజుయాదవ్, చాట్ల ఉమేష్ ,మాజీ MPTC సభ్యులు కురుమే మహేందర్ షేక్ నాసర్ హైమద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.సురేందర్, సాయన్న ,రహీముద్దీన్ ,హసీబ్, ఆబుద్, కేశవ్,దశరథ్, అనిల్ అప్పా MD సద్దాం,మౌలానా, కార్యకర్తలు నాయకులు గ్రామ పార్టీలు ఉన్నారు.

# అదిలాబాద్ మట్లోద్ది గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి హైమాక్స్ లైట్లను ప్రారంభించి ఆడే గజేందర్



ఆడే గజేందర్ సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ప్రతినిధి : నేరడిగొండ మండలంలోని మాట్లొద్ది గ్రామస్తుల పిలుపుమేరకు ఆలయని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామంలో 3 హైమాస్ లైట్లను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు గ్రామస్తులు వారికి శాలువతో సన్మానించారు, అనంతరం గ్రామస్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో కలిసి భోజనం చేశారు అడిగిన వెంటనే హైమాస్ లైట్లను ఏర్పాటు చేసిన ఆడే గజేందర్ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఆయన వెంట బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రమేష్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి , యువనాయకుడు యండి సద్దాం, వసంత్ రావు, మౌలానా తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే సంక్షేమ పథకాలు



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఆదివాసీ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ శనివారం మాట్లాడుతు? పద్దెల క్రితం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డులు అందిస్తుందని అయన అన్నారు.

# ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ ను రైల్వే డిఆర్ఎం ప్రదీప్ కాంబ్లే శనివారం సందర్శించారు.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ ను రైల్వే డిఆర్ఎం ప్రదీప్ కాంబ్లే శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, తదితర వాటిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆయనను శాలువతో సత్కరించారు అనంతరం పెండింగ్ ప్రాజెక్టులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే రైల్వే సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. అదనపు రైళ్లు పొడిగించడం పెండింగ్ లో ఉన్న పిట్ లైన్, రైల్వే అండర్ బ్రిడ్జి, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే కృషితో రైల్వే శాఖ తరపున అవసరమైన అన్ని చర్యలు చేపట్టి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు. రైల్వే పిట్ లైన్ పనులు కొనసాగుతున్నాయని.. రెండు మూడు నెలలు పూర్తి అవుతాయని ఎంపీ నగేష్ తెలిపారు. రైల్వే డబల్ లైన్ సర్వే కోసం రైల్వే బోర్డు ఆర్డర్ ఇచ్చిందన్నారు. ప్రధానంగా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిఆర్ఎమ్ కోరినట్లు ఎమ్మెల్యే పాయల శంకర్ తెలిపారు. అదిలాబాద్ జిల్లా నుండి కొత్త రైలులను ప్రారంభించాలని అన్నారు. రైల్వే కు సంబంధించిన సమస్యలు సాధ్యమైనంత తొందరగా కొలిక్కి వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు... వీరితోపాటు రఘుపతి గణేష్ ముకుందరావు శివ తదితరులు

# సీఆర్ వో - వినియోగదారుల హక్కుల సంస్థ 15వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



వినియోగదారుల అవార్డు అందుకుంటున్న సి ఆర్ ఓ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు షేక్ ఇఫ్రాన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సీఆర్ వో - వినియోగదారుల హక్కుల సంస్థ 15వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ప్రశంసాపత్రం కాన్ స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో వినియోగదారుల రత్న అవార్డు, ఎడ్యుకేషన్ న్యూఢిల్లీ, ఆదిలాబాద్ జిల్లా సభ్యులు ఢిల్లీలో జరిగిన సమావేశానికి హాజరైన జాతీయ అధ్యక్షుడు నవీన్ శర్మ సర్ రాష్ట్ర అధ్యక్షుడు రామగురి హరిబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.కిరణ్ కుమార్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఇర్ఫాన్ ఉమ్మడి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు తనిరు హేమావతి.ప్రధాన కార్యదర్శి బి. శ్రావణ్.యూసుఫ్ పరేఖ్.వోరింగ్ అధ్యక్షుడుగోలి.శివన్న.కార్యదర్శిచాంద్.బాలాజీ.మాధవ్ ramakanth. shoueb.shivajivarma.sk నదీమ్.పుష్ప, సీఆర్వో టీమ్ సభ్యులు

# ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు

## వేడుకలలో పాల్గొన్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి... పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు....



కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ జస్టిస్ ఫర్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి

నిర్మల్ జిల్లా కుబీర్ ఏప్రిల్ 12 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రంలోని చిన్న హనుమాన్ ఆలయంలో ఈరోజు అంగరంగ వైభవంగా హనుమాన్ దినోత్సవ వేడుకలు బ్రహ్మణోత్తముల మధ్య, మంత్రోచ్చరణలతో జరిగాయి. ప్రతి సంవత్సరం చైత్రమాసం శుక్లపక్ష పౌర్ణమి రోజున శ్రీ ఆంజనేయస్వామి జన్మోత్సవ కార్యక్రమాలు, గౌరీ గణపతి పూజ, పుణ్యహ వాచనము, మరియు నవగ్రహ, సర్వత్రోభద్ర మండపం పూజ మరియు హెూమము పలు దంపతుల సమక్షంలో పూజారి కార్యక్రమాలు పురోహితులు ప్రమోద్ జోషి, సాయి ప్రసాద్ జ్యోషి జరిపించారు. తదనంతరం తీర్థ ప్రసాదాలు, అన్నదానము జరిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి పుప్పాల పీరాజి,సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ డాక్టర్ సాప పండరి, బచ్చు వార్ రమేష్, తగిలిపెల్లి ప్రదీప్, దేవరశెట్టి శ్రీనివాస్, రేడిశెట్టి సంతోష్, నిఖిల్, సంతోష్ పటేల్, అర్గుల్వార్ శ్రీధర్,డాక్టర్ ఠాగూర్ దత్తు సింగ్, పోగుల లింగన్న కోల్సిక్ వార్ సతీష్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అది ముమ్మాటికీ ప్రభుత్వ భూమే

**ఇందులో ఎలాంటి వివాదాలు లేవు**
**టీజీఐఐసీ బాండ్లతో 10వేల కోట్ల రుణం**
**మాకు రుణం ఇచ్చింది ఐసీఐసీఐ బ్యాంకు కాదు**
**మధ్యవర్తిత్వం చేసిన సంస్థకు ఫీజు చెల్లించాం**
**సీఎంగా రేవంత్‌రెడ్డే ఉంటరు.. ఉండి తీరుతరు**
**విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు**
**అసలు ప్రశ్నలకు సమాధానం దాటవేత**



హైదరాబాద్, ఏప్రిల్ 12 అమృత్ తెలంగాణ: కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలు ముమ్మాటికి ప్రభుత్వ భూమేనని, దీనిపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలున్నాయని, ఇందులో ఎలాంటి సందేహాలు, వివాదాలు లేవని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ అంశానికి సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై ఆయన వివరణ ఇచ్చారు. శ్రీధర్‌బాబు శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ బాండ్ల ద్వారా రూ.10వేల కోట్లు రుణం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వానికి రుణం ఇచ్చింది ఐసీఐసీఐ కాదని చెప్పారు. మర్చంట్ బ్యాంక్(బ్రోకర్) ద్వారా టీజీఐఐసీ బాండ్లతో నిధులను సమీకరించినట్టు తెలిపారు. ఈ భూములకు సంబంధించిన బాండ్లను వేలం వేయడం ద్వారా రూ.8,476 కోట్లు ఖజానాకు చేరాయని, మిగిలిన మొత్తం త్వరలోనే వస్తుందని తెలిపారు. ఇందుకోసం కంపెనీలు, టీజీఐఐసీకి మధ్యవర్తిత్వం వహించినందుకుగాను బీకాన్ ట్రస్టీ అనే సంస్థకు ఫీజు చెల్లించినట్టు వెల్లడించారు.

సమాధానాల దాటవేత

కంచ గచ్చిబౌలి భూములపై ఏఐ ద్వారా సృష్టించిన గ్రాఫిక్స్ ఫొటోలతో అసత్య ప్రచారం చేశారని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. అది అటవీ భూమి కాదని, ప్రభుత్వ భూమి అని తెలిపారు. అయితే ఆ భూములపై వివరణ ఇచ్చేందుకు సుమారు గంటన్నరపాటు మీడియాతో మాట్లాడిన మంత్రి.. అసలు ప్రశ్నలకు సమాధానం దాటవేశారు. ఆ భూముల్లో ప్రభుత్వం నిర్ణయించిన ఎకరం భూమి విలువ రూ.75 కోట్లను రూ. 52 కోట్లకు ఎందుకు తగ్గించారనే ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పలేదు. ఈ భూముల ద్వారా సేకరించిన నిధుల్లో రైతుభరోసా కోసం రూ.5,463 కోట్లు, రుణమాఫీ కోసం రూ.2,146 కోట్లు, సన్నధాన్యం బోనస్ కోసం రూ.947 కోట్లు వెచ్చించినట్టు తెలిపారు.

కానీ ఆ నిధులతో రైతుభరోసా పూర్తిచేస్తామని అనుకూల పత్రికలకు లీకులిచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ఆ నిధులను ఇతర పథకాలకు కూడా ఎందుకు ఖర్చు చేసిందనే అంశంపై స్పష్టత ఇవ్వలేదు. నమస్తే తెలంగాణ కూడా శుక్రవారం ప్రచురించిన కథనంలో కంచ గచ్చిబౌలి నిధులు రైతుభరోసాకు కాకుండా దారిమళ్లాయనే అంశాన్ని ఎత్తి చూపింది. శ్రీధర్‌బాబు సైతం ఇదే విషయాన్ని ధ్రువీకరించారు. నవంబర్ 30 నాటికే రుణమాఫీ పూర్తయిందని ప్రకటించిన ప్రభుత్వం డిసెంబర్ చివర్లో వచ్చిన కంచ గచ్చిబౌలి భూమి నిధులను రుణమాఫీకి ఏ విధంగా ఖర్చు చేసిందో చెప్పలేదు.

సీఎంగా రేవంత్‌రెడ్డే ఉంటరు

సీఎంగా రేవంత్‌రెడ్డే ఉంటరు.. ఉండి తీరుతరని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఎలాంటి అవినీతి లేకుండా, మంచి సంక్షేమ పాలన అందిస్తున్నారని కితాబిచ్చారు.

# పోలీస్ అక్క ప్రోగ్రాం లో బాగంగా కేజీబీవీ లో పోలీస్ అక్క నిద్ర, సదా మీ సేవలో







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ లేదా కెజిబివి అనేది భారతదేశంలోని బలహీన వర్గాల కోసం పనిచేస్తున్న బాలికల మాధ్యమిక పాఠశాల.గ్రామీణ ప్రాంతాల్లో, అణగారిన వర్గాల్లో లింగ అసమానతలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఈ లింగ అసమానతలను ఎలా చేస్తే మనం సాధ్య మైనంత వరకు ఆ పాఠశాల లోని విద్యార్తుల సమస్యలను నివారించ గలుగుతాము అని ఒక సరికొత్త ఆలోచన ఒరవడితో, కేవలం ఒక మహిళ ఉంటేనే ఆడపిల్లల సమస్య లను దగ్గరుండి అర్థం చేసుకుంటారనే ఉద్దేశం తో రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా జిల్లా లోని 18 పాఠశాలలకు 18 మంది మహిళా కానిస్టేబుల్ లను పర్యవేక్షణ అధికారులుగా నియమించి ఒక్కో పాఠశాలలను ఒక్కో మహిళ కానిస్టేబుల్ దత్తత తీసుకోవటం జరిగింది ఇందులో భాగంగా నిన్న టి నుండి మహిళా సిబ్బంది స్కూల్ లో విద్యార్థిని లతో కలసి ఉంది మరియు రాత్రి వారితో బడా చేయటం జరిగింది. వారి తో ఉంటేనే వారి సాధక బాధలు తెలుస్తాయని మరియు వారిని మానసికంగా ఉత్తేజపరచవచ్చని అక్కడే బస చేయటం జరిగింది. రాత్రి వారి తో స్నేహపూర్వకంగా ఉంటూ వారికి జరుగుతున్న వార్షిక పరీక్షల గురించి, పరీక్షలు ఎలా రాయాలి , ఎలా ప్రిపేర్ కావాలి అనేది చెప్పటం జరిగింది. ఉదయమే మానసిక ఉల్లాసం కోసం, శారీరకంగా ఉత్తేజం కోసం యోగా కూడా చూపించటం జరిగింది. రాత్రి అక్కడే నిద్రించి దగ్గరుండి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని వారితో కలిసి మెలిసి ఉండటం తో వారు చాలా సంతోషించారు

# కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది.. జోగు రామన్న



కార్యక్రమంలో ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, కొండ గణేశ్, బట్టు సతీశ్, ఉగ్గే విఠల్, అన్నెలా వసంత్, నవతే శ్రీనివాస్, ప్రశాంత్, వినోద్ పాల్గొన్నారు.

ఎదులాపురం, ఏప్రిల్ 12 :అమృత్ తెలంగాణ: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలో మొట్టమొదటి సారి ఆలయాల నిర్మాణాలను ప్రభుత్వ నిధులతో చేపట్టడం సాధ్యమైదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శనివారం హనుమాన్ జయంతిని పురసరించుకుని ఆదిలాబాద్ పట్టణం లోని పలు హనుమాన్ ఆలయాలను సందర్శించారు. ప్రతేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికి శాలువాతో సతరించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. ఈ

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

తాంసి, ఏప్రిల్ 12 :అమృత్ తెలంగాణ: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి జోరుగా చేరికలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. పాలోడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి శనివారం జామిడి గ్రామంలో ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేళ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి చేరుతున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై 16 నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ వినోద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణ, మాజీ సర్పంచ్ స్వప్న, మాజీ ఎంపీటీసీలు మహేందర్, మలపతి అశోక్, నాయకులు సైకే అశోక్, రజినీకాంత్‌రెడ్డి, గంద్రత్ అశోక్, సిరిసిరి లక్ష్మిపతి, ఉత్తం, భూమన్న, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

# బ్యాంక్ కు కన్నము వేసి గ్యాస్ కట్టర్ల తో దొంగతనానికి యత్నించిన కరడుగట్టిన దొంగల ముఠా అరెస్ట్

బ్యాంకు దొంగతనానికి విఫలయత్నం చేసిన దొంగల ముఠా నుండి ముగ్గురు దొంగల అరెస్ట్, ముగ్గురు పరారి , ముగ్గురు ప్రస్తుతము జైల్లో అరెస్ట్ ఐ ఉన్నారు ప్రజల మధ్యలో ఉంటూ ఎన్నో నేరాలకు పాల్పడుతూ బ్యాంకుకు కన్నం వేసే ప్రయత్నం చేసిన పాత నేరస్తులను, చాకచక్యంగా దొంగలను పట్టుకున్న సిసిఎస్ మరియు రూరల్ పోలీస్ సిబ్బంది. పత్రిక సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఈరోజు ఉదయం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ పట్టణంలోని వివిధ కాలనీలకు సంబంధించి ఒక ముఠా గా ఏర్పడి జల్సాలకు అలవాటుపడి పలువురు యువకులు నేరాలకు పాల్పడుతూ జల్సాలకు తిరుగుతూ డిసెంబర్ 12 వ తారీఖున ఆదిలాబాద్ గ్రామీణ మండలం రామాయి గ్రామంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకు కు కన్నం వేసి లోపలి ప్రవేశించి బ్యాంకులో అమర్చిన మోషన్ డిటెక్షన్ అలారాం సైరన్ రావడంతో దొంగాతనం విఫలమై, పారిపోవడం జరిగింది. ఈ కేసు నందు మొత్తం 9 మంది దొంగలు నేరానికి పాల్పడగా, అందులో ముగ్గురు వ్యక్తులు ఈరోజు ఆదిలాబాద్ గ్రామీణ మండలం కచకంటి గ్రామ శివారులో పోలీసులకు అనుమానాస్పదం గ కనిపించగా పోలీసులు పట్టుకోగా నేరం అంగీకరించారు మరియు వారి వద్ద నుండి బ్యాంకు దొంగతనానికి ఉపయోగించిన గ్యాస్ సిలిండర్, గ్యాస్ కట్టర్, గడ్డపార స్వాధీనపరచుకోనైనది. నిందితులలో

A1) చవాన్ రవి (కీలక సూత్రధారి, సుపరి మర్డర్ కేసులో నిందితుడు), ప్రస్తుతం వేరే కేసు నందు అరెస్టై జైల్లో ఉన్నాడు. ఇతను గతం లో మావల పోలీస్ స్టేషన్ లో రఘుపతి తో పాటు ఒక హత్య యత్నం కేసు లో జైలు కి వెళ్ళినాడు మరియు జిల్లాల పోలీస్ స్టేషన్ల లో దొంగతనం కేసులలో జైలు కి వెళ్ళినాడు.

A2) సన్నీ ఏ సుక్దేవ్ సన్నీ, ప్రస్తుతం వేరే కేసు నందు అరెస్టై జైల్లో ఉన్నాడు. (ఇతను కూడా ఎన్నో నేరాలలో జైలుకు వెళ్లి వచ్చినాడు )

A3) పుష్ప ఏ పవన్ (పరారి)

A4) గోవిందుడు కార్తీక్ ఏ గోల్డెన్ కార్తీక్, ప్రస్తుతం 2 టౌన్ లో మర్డర్ కేసు నందు అరెస్టై జైల్లో ఉన్నాడు. (ఇతని పై రౌడీ షీట్ ఉంది )

A5) దగడ్ సాయి ఏ సెంబేటి సాయికుమార్ ఏ కుంచాల సాయి కుమార్ s/o రత్తాలు , వయస్సు: 24 సం. కులం: మున్నురుకపు నివాసము భుక్తపూర్ (అరెస్ట్) (ఇతను కూడా ఎన్నో కేసులలో అరిస్ట్ ఐ జైలుకు వెళ్ళి వచ్చినాడు )

A6) మణికంఠ (పరారీ)

A7) జాదవ్ రాజు (పరారీ)

A8) అశోక్ ఏ ఆశ s/o గిరిజాజి, వయస్సు: 24 సం. కులం: కుర్మా, నివాసము: KRK కాలనీ (అరెస్ట్)ఇతను గతం లో మావల పోలీస్ స్టేషన్ లో ఒక హత్య యత్నం కేసు లో జైలు కి వెళ్ళినాడు మరియు వివిధ పోలీస్ స్టేషన్ల లో దొంగతనం కేసులలో జైలు కి వెళ్ళినాడు

A9) మినుగు రాజేశ్వర్ ఏ రాజేష్ s/o లింగాన్న, వయస్సు: 24 సం, కులము: SC మాల అరెస్ట్)

09 మంది పై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 254/ 2024, u/sec 331(4),305 =/w 62 BNS తో కేసు నమోదు చేయబడిందని తెలిపారు. ఈ నిందితులందరూ వివిధ జిల్లాల్లో పలు దొంగతనాలు నిర్వహించినట్టు కేసులు నమోదు చేసి ఉన్నట్లు తెలియజేశారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని, మిగిలిన వారిని అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వివరాలను తెలియజేస్తూ ఈ చోరీకి కీలకంగా వ్యవహరించిన చౌహన్ రవి ప్రస్తుతం జైల్లో ఉన్నాడని ఇతను ఆదిలాబాద్ పట్టణంలో పలు కేసులలో నిందితుడుగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు అదే విధంగా A2 సన్నీ మరియు A4 గోవిందుడు కార్తీక్ పలు కేసులను అరెస్టై ప్రస్తుతం జైల్లో ఉన్నట్లు తెలిపారు. దొంగతనం చేసిన పద్ధతిని వివరిస్తూ వీరందరూ దొంగతనానికి అందజ ఒక 10 రోజుల ముందు హై వే పై గల ఒక ధాబా లో రామాయి గ్రామం లో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో దొంగతనానికి ప్లాన్ రచించినారు మరియు ఇట్టి దొంగతనానికి చౌహాన్ రవి కీలకంగా వ్యవహరిస్తూ ఉన్నాడని తెలిపారు. వీరు డిసెంబర్ 12వ తారీఖున రామాయి గ్రామం కు వీరందరూ బైకులపై చేరుకొని అర్ధరాత్రి వరకు వేచి ఉండి ఒకరితర్వాత ఒకరు ఆలా అందరు కలిసి గోడకు కన్నంవేసీ ముందుగాసన్నీ బ్యాంకు లోపలికి వెళ్లి బీరువాలను తెరవడానికి అట్టి కన్నం లో నుండి లోపడింది వెళ్ళడానికి ప్రయత్నించినప్పుడు బ్యాంకు లో ముందుగానే ఏర్పరిచిన హ్యూమన్ డిటెక్షన్ అలారం మోగినందున వీరందరూ అక్కడి నుండి పరారయ్యారని తెలిపారు. ఆ రోజు నుండి ఇప్పటివరకు ప్రత్యేక బృందం దొంగలకై అన్వేషిస్తూ ఉండగా ముగ్గురు నిందితులు పట్టుబడ్డారని వారు వివరాలను వెల్లడించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, CCS సీఐ చంద్ర శేఖర్,రూరల్ సీఐ ఫణిధర్, ఎస్సై ముజాహిద్మరియు CCS సిబ్బంది తదితరులు పాల్గొన్నారు SP గారి అదేశాను సారము DSP గారి ఆధ్వర్యములో చాక చక్యముగా దొంగలను పట్టుకోన్న సీఐ చంద్ర శేఖర్, రూరల్ సీఐ ఫణిధర్, ఎస్సై ముజాహిద్ మరియు సిబ్బంది ఆదిలాబాద్ రూరల్ సిబ్బందిని జిల్లా SP గారు అభినంధించారు
.

%Crime No. 254/2024 U/s: 331(4),305 R/W 62 BNS,

Adilabad Rural Police Station.

Robbers arrested for unsuccessful attempt to rob a bank.

On December 12/13, 2024 intervening night some unknown offenders tried to rob the bank by making




hole to the backside wall of Telangana Grameena Bank at Ramai Village of Adilabad Rural Police Station. After making hole one of the accused entered in to the bank from that hole and at that human motion sensor alarm (Siren) was detected and blown up. On that the accused fled away from there.

A total of 09 thieves were involved in this case, out of which three people were caught to the police on the outskirts of Kachakanti village in Adilabad rural mandal todayand seized Gas Cutter, Cylinder and crowbar which was used in Bank robbery attempt. The accused are:

A5) Dagad Sai (Arrested)

A8) Ashok @ Asha (Arrested),previously he was arrested in a Attempt to Murder case at Mavala Police Station

A9) Minugu Rajesh (Arrested)

A1) Chavan Ravi (key mastermind, accused in the Supari murder case), currently arrested in property offence and in jail, previously he was arrested in a Attempt to Murder case at Mavala Police Station)

A2) Sunny @ Sukdev Sunny, currently arrested in property offence and in jail.

A3) Pushpa @ Pawan (absconding)

A4) Govindu Karthik @ Golden Karthik, currently arrested in Adilabad 2Town murder case and in jail.

A6) Manikantha (Absconding)

A7) Jadhav Raju (Absconding)

A case has been registered against 09 people at Adilabad Rural Police Station under Crime No. 254/ 2024, u/sec 331(4),305 r/w 62 BNS. In this case main conspirator was Chauhan Ravi, planned to commit this bank robbery and about 10days back to this offence he gathered all the accused at a Dhaba on national highway and held meeting with them and decided to commit bank robbery at Telangana Grameena Bank, at Ramai Village on 12th December. Later, on December 12, they all reached the village on bikes and waited until midnight and make hole to the back side wall of the bank and the accused Sunny went inside the bank from that hole,simultaneously the human detection alarm set in advance in the bank went off and they all fled from there. Since that day, a special team has been searching for the thieves and three of them were arrested and revealed the details. Adilabad DSP L Jeevan Reddy, CCS CI Chandra Shekar, Adilabad Rural CI Phanidhar, Rural SI Mujahid and CCS staff participated in the press meet.

All the accused were arrested previously in several theft cases in different districts. A special team has been formed to arrest the remaining accusedaccuse

# గులాబీ సేన రెడీ

ఆదిలాబాద్, ఏప్రిల్ 12.అమృత్ తెలంగాణ: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆదిలాబాద్ జిల్లా గులాబీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. వరంగల్ సభకు భారీ సంఖ్యలో వెళ్లడానికి నాయకులు, కార్యకర్తలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే ఆదిలాబాద్, బోథ్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు సమావేశాలు నిర్వహించారు. ఆదిలాబాద్ నియోజకవర్గ సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ నియోజకవర్గ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వరంగల్ సభను విజయవంతం చేసేలా నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి పల్లె నుంచి వెళ్లడానికి నాయకులు గ్రామస్థాయిలో సమావేశం నిర్వహించి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సభను విజయంవతం చేసేలా వాల్ రైటింగ్స్ ప్రారంభించారు. ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో వాల్ రైటింగ్స్ రాయించారు.

కాంగ్రెస్‌పై జనాగ్రహం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంది. రుణమాఫీ, రైతు భరోసా, తులం బంగారం ఇతర పథకాల అర్హులైన వారికి అందకపోవడంతో జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ సభకు గ్రామాల నుంచి జనం వెళ్లడానికి ఆసక్తి




చూపుతున్నారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పటిష్టంగా ఉంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత నాయకులు పార్టీ వెన్నంటే ఉంటూ అధిష్టానం సూచనల మేరకు ప్రభుత్వ వ్యతరేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

# మాటలతో మభ్యపెట్టి చీరల దొంగతనం

మియాపూర్, ఏప్రిల్ 12: అమృత్ తెలంగాణ: కొనుగోలుదారుల మంటూ దుకాణంలోకి వచ్చి విక్రేతలు, సేల్స్ మెన్లను మభ్యపెట్టి చీరలు దొంగిలిస్తున్న ఓ ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమా ర్, సీఐ క్రాంతి, డీఐ రమేష్‌నాయుడుతో కలిసి మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లాకు సంబంధించిన పలువురు ఓ ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పా ల్పడుతున్నారు. ఈనెల మూడవ తేదీన మి యాపూర్ ఎంఏనగర్‌లో ఓ వస్త్ర దుకాణంలో ఈ బృందం విక్రేతలను మాయ చేసి విలువైన చీరలను చోరీ చేసింది . దుకాణదారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి దొంగల ముఠాను అరెస్టు చేశారు. ఈ ముఠా మియాపూర్, మధురానగర్, సరూర్ నగర్, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దుకాణాలలో విలువైన చీరలను దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు. దొంగతనాలకు పాల్పడుతున్న వెంకటేశ్వరరావు, సుభాషిని, యశోద, తిరుపతమ్మ ,రమణ, వెంకటేశ్వరమ్మ, వెం కటేశ్వర్లును అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ కొలిపూర తదితర కాలనీలో గల శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం ఆదిలాబాద్ లోని సంజయ్ నగర్. బుక్తాపూర్. రవీంద్ర నగర్ పోలీస్ కాలనీ... కొలిపూర తదితర కాలనీలో గల శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని స్వామివారి పల్లకి మోశారు. జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు గతిక క్రాంతి కుమార్ దశరథ్ పటేల్ ముకుందరావు సాయి. లాలమున్న జోగురవి తదితరులు పాల్గొన్నారు.

# పప్పు.. జరిగింది తప్పు!

మంచిర్యాల, ఏప్రిల్ 12 అమృత్ తెలంగాణ: 'మీరు తప్పులు చేస్తున్నారు.. మేం విమర్శలు ఎదురొంటున్నాం. మీ సొంత నిర్ణయాలతో మేం ఇబ్బందులు పడుతున్నాం..' ఇదీ రెండు రోజుల కిందట ఐసీడీఎస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏకంగా రాష్ట్ర మంత్రి సీతక ఆవేదన ఇది.. ఐసీడీఎస్‌లో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనడానికి ఇదే పెద్ద నిదర్శనం. కొద్ది రోజుల కిందట కందిపప్పు కొనుగోలు విషయంలో అధికారులు ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా నచ్చిన వారికి కట్టబెట్టారు. అంగన్‌వాడీల్లో అధికారులు నిబంధనలు తుంగలో తొకుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏ కాంట్రాక్టు అయినా నచ్చిన వారికి కట్ట బెడుతున్నారు. ఇదంతా జిల్లాలోనే ఉన్నతాధికారులకు సైతం తెలియకుండా చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అంగన్‌వాడీ కేంద్రాలకు కందిపప్పును సరఫరా చేసే కాంట్రాక్టర్ల ఎంపిక ఇష్టారాజ్యంగా సాగుతున్నది. నిబంధనల ప్రకారం టెండర్లను ఆహ్వానించి, తకువ ధరకు కోట్ చేసే కాంట్రాక్టర్‌ను ఎంపిక చేయాలి. కందిపప్పు కొనుగోళ్లకు రాష్ట్రస్థాయి అధికారులు గరిష్ఠ ధర కిలో రూ. 164గా నిర్ణయించారు. దీన్ని అధికారులు తమకు అనుకూలంగా మలుచుకున్నారు.

కలెక్టర్‌కే తెలియకుండా కాంట్రాక్ట్ కట్ట బెట్టారు..

వాస్తవానికి అధికారులు నిబంధనలకు అనుగుణంగా పనులు చేసి టెండర్లు పిలిస్తే కాంట్రాక్టర్ల మధ్య పోటీ పెరిగి తకువ ధరకు కోట్ చేసే అవకాశాలుంటాయి. ప్రభుత్వానికి ఖర్చు మిగులుతుంది. అయితే, అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు.



కొందరు అధికారులు మాట్లాడుకుని ఎలాంటి టెండర్లు లేకుండానే కాంట్రాక్టర్లను ఎంపిక చేశారు. మంచిర్యాల జిల్లాలో కట్టబెట్టిన కంట్రాక్టర్ రూ. 163 కోట్ చేశారు. గతంలో ఇకడ కోడిగుడ్లు సరఫరా చేసిన వ్యక్తికే ఈ పప్పు సరఫరాకు సంబంధించిన కాంట్రాక్టు కూడా అప్పజెప్పడం గమనార్హం. ఆయన చిన్న కోడిగుడ్లు సరఫరా చేయడంపై వచ్చిన విమర్శలను ఉన్నతాధికారులు పట్టించుకోకుండా ఇప్పుడు తిరిగి ఆయనకే కందిపప్పు కాంట్రాక్టు అప్పజెప్పడం అనుమానాలకు తావిస్తున్నది.

అకడ అలా..ఇకడ ఇలా..?

రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల నిబంధనల ప్రకారం టెండర్లు నిర్వహించగా, అకడ తకువకు కోట్ చేశారు. హైదరాబాద్‌లో కిలోకి రూ. 118, సూర్యాపేటలో రూ. 122.22, ఖమ్మంలో రూ. 124.95, పెద్దపల్లిలో రూ. 131 చొప్పున ధర చెల్లించి, కందిపప్పును కొనుగోలు చేస్తున్నారు. మంచిర్యాలలో మాత్రం రూ. 163కు కోట్ చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇంకా విచిత్రం ఏమిటంటే ప్రస్తుతం రిటైల్ మారెట్‌లో కిలో కందిపప్పు ధర రూ. 95 నుంచి రూ. 120 మధ్యే ఉండడం గమనార్హం..ఇలా అధికారులు తమకు నచ్చిన వారికి కట్టబెట్టి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తుండడం గమనార్హం. ఇందులో డబ్బుల స్థానంలో అడ్వాన్స్‌గా చెకు ఇచ్చినట్లు తెలుస్తున్నది.

మంత్రి సీతక సీరియస్ ..

ఇంత జరిగినా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు ఈ వ్యవహారం తెలియక పోవడం గమనార్హం. కాంట్రాక్టు విషయంలో టెండర్లు పిలవకపోయినా డీపీసీ (డిస్ట్రిక్ట్ పర్చేస్ కమిటీ) ద్వారా అయినా కందిపప్పు కొనుగోలు చేయాలి. కానీ కలెక్టర్ సైతం ఇది తెలియకపోవడం కొసమెరుపు. ఈ వ్యవహారంలో ఏకంగా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక వీడియో కాన్ఫరెన్స్‌లో సీరియస్ అయ్యారు. కందిపప్పు కొనుగోలు విషయంలో సొంత నిర్ణయాలు ఎందుకు తీసుకున్నారు..? కొన్ని జిల్లాల అధికారులు పాత కాంట్రాక్టర్లకి కందిపప్పు సరఫరాను నామినేషన్ పద్ధతిలో ఎందుకు కట్టబెట్టాల్సి వచ్చింది..? సంజాయిషీ ఇవ్వాల్సిందేనంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో కంగుతినడం అధికారుల వంతయింది. మరి ఇప్పటికైనా అధికారులు నామినేషన్ పద్ధతిలో కేటాయించిన ఈ కందిపప్పు టెండర్ రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలుస్తారో లేక అలాగే కొనసాగిస్తారో వేచి చూడాల్సిందే..

# మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్ల కలకలం!




కుమ్రం భీం ఆసిఫాబాద్, ఏప్రిల్ 12 అమృత్ తెలంగాణ: 'ఆదివాసీల మీద అప్రకటిత యుద్ధం.. మావోయిస్టులారా తీరవా.. మీ రక్త దాహాలు, ఇదేనా మీ సిద్ధాంతం..? ఇందుకోసమేనా మీ పోరాటం..? మావోయిస్టులపై ఆదివాసులు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి జాగ్రత్తా !' అని ప్రశ్నిస్తూ హెచ్చరికలతో ఆదివాసీ యువజన సంఘం, తెలంగాణ రాష్ట్రం పేరిట అంటించిన పోస్టర్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాల్లో కలకలం రేపాయి. ములుగు జిల్లాలోని వాజెడు, వెంకటాపురం మండలాల్లోని ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉన్న కర్రెగుట్ట పేలుడు ఘటన, మందుపాతర అమర్చడంపై మావోయిస్టులు చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ.. ముద్రించిన పోస్టర్లు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. ఈ పోస్టర్లపై చింతలమానేపల్లి మండలం కర్జవెల్లి, బెజ్జూరు మండల కేంద్రంలోని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆదివాసీ సంఘం పేరిట మావోయిస్టులకు హెచ్చరికలు జారీ చేయడంతో ఈ ప్రాంతంలో పోలీస్ శాఖ అప్రమత్తమై ప్రత్యేక నిఘా పెంచారు. వీటిని ఆదివాసీ సంఘం నాయకులు పోస్టర్లను అంటించారా ? లేదా ? ఇంకా ఎవరైనా ఇలాంటి పని చేశారా ? అనే దానిపై పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతున్నారు. ములుగు జిల్లాలో జరిగిన ఘటనను ఇక్కడ ప్రస్తావిస్తూ వాల్ పోస్టర్లు అంటించి మావోయిస్టులకు సవాల్ విసరడంపై చర్చనీయాంశమైంది.

# పసుపుబోర్డు ఎక్కడుందో చెప్పాలి

ఖలీల్‌వాడి, ఏప్రిల్ 12 :అమృత్ తెలంగాణ: జిల్లాలో పసుపు బోర్డు ఎక్కడ ఉన్నదో ఎంపీ అర్వింద్ చెప్పాలని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. నేమ్ ప్లేట్ నిజామాబాద్‌లో, పసుపు బోర్డు ఆఫీస్ ఢిల్లీలో ఉన్నదని ఎద్దేవా చేశారు. ఎంపీ అర్వింద్ పెద్ద రాబంధు అని ఒక ప్రకటనలో విమర్శించారు. అర్వింద్ జిల్లాకు పట్టిన శని అని, పెద్ద అవినీతి గని అని ధ్వజమెత్తారు. అబద్ధాలకు అరవింద్ నిలువెత్తు అద్దమని పేర్కొన్నారు. పదవుల కోసం రంగులు మార్చే ఊసరవెల్లితో సమానమని మండిపడ్డారు. ఎంపీగా జిల్లా అభివృద్ధికి నయా పైసా తెచ్చారా అని ప్రశ్నించారు. అర్వింద్ రైతు ద్రోహి అని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో అర్వింద్ కుటుంబం ఎక్కడ ఉన్నదని నిలదీశారు. ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి డబ్బులు దండుకుంటూ, సీమాంధ్రుల పంచన చేరి తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోయిన చరిత్ర డీఎస్ కుటుంబానిదని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి మౌత్ స్పీకర్‌గా మారిన అర్వింద్, పదేపదే కేసీఆర్ ఫాం హౌస్ గురించి మాట్లాడడం సిగ్గుటన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై నోరెత్తని బీజేపీ నేతలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఒక్క రోజైనా బీజేపీ నాయకులు పోరాడారా ? అని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్‌ది ఉద్యమ కుటుంబమని, అర్వింద్‌ది అవినీతి ఫ్యామిలీ అని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, కవిత కాలిగోటికి సరిపోరని పేర్కొన్నారు. కేసీఆర్‌ను తెలంగాణ తెచ్చిన మనిషి అని కూడా చూడకుండా, ఆయన వయస్సుకు గౌరవం ఇవ్వకుండా బీజేపీ నేతలు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

గల్లీ లీడర్ల కన్నా అధ్వాన్నంగా తప్పుడు కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఎందుకు విషం కక్కుతున్నావని, తెలంగాణ తెచ్చినందుకా ? తెలంగాణకు అన్ని విధాల అభివృద్ధి చేసినందుకు కేసీఆర్‌ను తిడుతున్నావా అని



ప్రశ్నించారు. ఆయన భాష ఇలాగే కొనసాగితే జిల్లా ప్రజలే అర్వింద్ నాలుకను చీరేస్తారని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు తిట్లతో ప్రజల దృష్టిని మళ్లించలేరన్నారు.

కాంగ్రెస్, బీజేపీ తెలంగాణకు వ్యతిరేకం

హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో బీజేపీ ఎంపీ పాత్రపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పల్లకి మోస్తున్న బీజేపీ ఎంపీలు ఒక్కనాడైనా తెలంగాణ కోసం ఢిల్లీలో గళమెత్త లేదని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు రూపాయి ఇవ్వకుండా మొండిచేయి చూపినప్పుడు ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు తెలంగాణకు వ్యతిరేకమని, ఆ పార్టీలకు తెలంగాణ సోయి లేదన్నారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణకు, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం నిరంతరం కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# కేసీఆర్‌ది అలుపెరుగని పోరాటం



మధిర, ఏప్రిల్ 12 :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అలుపెరుగని పోరాటం చేశారని, ముఖ్యమంత్రిగా పదేళ్లు అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని తీర్చిదిద్దారని జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. వరంగల్‌లో ఈ నెల 27న జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు సిరిపురం గ్రామంలో వాల్ రైటింగ్ చేస్తూ శనివారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కమల్‌రాజు బ్రష్ పట్టి కేసీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు రాశారు. అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ ప్రాణాలకు తెగించి పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించారని, రైతులు, నిరుపేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవాలకు ఊరూరు నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బొగ్గుల భాసర్‌రెడ్డి, చావా వేణు, చిత్తారు నాగేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కనకపుడి బుచ్చయ్య, కోన నరేందర్‌రెడ్డి, గుర్రాల పెద్ద సైదిరెడ్డి, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నంబూరు శ్రీనివాస్‌రావు, పల్లపాటి కోటేశ్వరరావు, ఆళ్ల నాగబాబు, పరిశ శ్రీనివాసరావు, రామాల ముకోటి, చారి, పెయింటర్ భాసర్, కనకపొడి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు రూ. 25వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి

చిన్నకోడూరు, ఏప్రిల్ 12:అమృత్ తెలంగాణ: వడగండ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25 వేల ఇన్‌పుట్ సబ్సిడీ అంచాలని, అలాగే రైతులకు వానకాలం సాగుకు ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. చిన్నకోడూరు మండలంలోని గోనెపల్లి, ఇబ్రహీంనగర్, రామునిపట్ల, రామన్నపల్లి, ఎల్లాయిపల్లి, కొచ్చర్ల, కాసారంపల్లి, కొత్తపల్లి, చెలకలపల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షం, వడగండ్ల వానకు నష్టపోయిన రైతుల పంటలు, మామిడి తోటలు, కూరగాయల పంటను శనివారం ఆయన సందర్శించి రైతులకు ధైర్యం చెప్పా రు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. వడగండ్ల వర్షంతో నష్టపోయి రైతులు చాలా ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే బాధిత రైతులను ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మాటలు ఎక్కువ, చేతలు తక్కువ అని విమర్శించారు. చిన్నకోడూరు మండలంలో ఇప్పటిదాకా 5300కి పంట రుణమాఫీ అయ్యిందని, మరో 7352 మందికి రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. రైతుబీమా పథకం అమలు కావడం లేదన్నారు. పంటల బీమా పత్తాలేకుండా పోయిందన్నారు. జిల్లాలోని వడగండ్ల వానకు 16 వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందన్నారు. పంట చేతికొచ్చే సయమానికి నష్టం జరిగి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలిపారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కాలువల ద్వారా నీళ్లు ఇచ్చారని, రేవంత్ ప్రభుత్వం మాత్రం రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నదని



మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మాజీ ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ కనకరాజు, సదానందంగౌడ్, సీనియర్ నాయకులు మేడికాయల వెంకటేశం, ఏంరెడ్డి భూమిరెడ్డి, కొండం రవీందర్‌రెడ్డి, ఉమేశ్‌చంద్ర, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి కేంద్రం విఘాతం : ఎస్‌కే సాబీర్ పాషా

కొత్తగూడెం అమృత్ తెలంగాణ: భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు కలిగిన 147 కోట్ల మంది భారతీయులను ఒక్కతాటి పైకి తెచ్చిన మన రాజ్యంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాలనా సాగిస్తోందని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాప్త నిరసనల పిలుపులో భాగంగా సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండల కేంద్రంలో శనివారం పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సర్దార్ భగత్ సింగ్ చిత్ర పటాలతో మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించిన అనంతరం మానవాహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ.. కులం కన్న దేశం మిన్న అని భావించిన భగత్ సింగ్ త్రయం లాంటి అనేక మంది దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారని, స్వేచ్ఛాయుత భారతావనికి దేశం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని డాక్టర్ అంబేద్కర్ అందించినట్లు తెలిపారు. అటువంటి త్యాగధనుల ఆశయాలకు తూట్లు పొడుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ బీజేపీ వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని, ప్రశ్నించిన వారిని నిర్బంధాలకు గురిచేస్తున్నట్లు తెలిపారు. సీబీఐ, ఈడీ, ఎన్నికల సంఘం తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ దక్షిణాది రాష్ట్రాలపై వివక్షత ప్రదర్శిస్తున్నారన్నారు. ఏడాదికి కోటి ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలకు, మహిళలపై దాడులు ప్రమాదకర పరిస్థితులకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ పేద, మధ్యతరగతి వర్గాలను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు.


# ఊపేయడానికి సిద్ధమైన హాట్ బ్యూటీ!



అమ్మడు తొలుత ఓ లవ్ స్టోరీతో వచ్చిన సమయంలో పూరి కళ్లలో పడటంతో 'ఇస్మార్ట్ శంకర్' లో చాన్స్ అందుకుంది. 'ఇస్మార్ట్ శంకర్' తో హాట్ బ్యూటీ గా వెలుగులోకి వచ్చిన నభా నటేష్ గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు తొలుత ఓ లవ్ స్టోరీతో వచ్చిన సమయంలో పూరి కళ్లలో పడటంతో 'ఇస్మార్ట్ శంకర్' లో చాన్స్ అందుకుంది. దీంతో నభా అవకాశాలకు దూరమైంది. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటూ అటెన్షన్ డ్రా చేస్తుంది. ఇన్ స్టాలో వెడెక్కించే ఫోటోలతో..భంగిమలతో అలరిస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా బ్యూటీ ఐటం భామగా కొత్త టర్నింగ్ తీసుకుంది. అదీ బాలీవుడ్ లో ఆ ఛాన్స్ రావడం విశేషం. సన్ని డియోల్ హీరోగా గోపీచంద్ మలినేని ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్- పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు హిందీలోనే నిర్మిస్తున్నాయి. ఇందులో ఐటం పాటకు పలువురు భామల్ని పరిశీలించి చివరిగా నభా నటేష్ ని ఎంపిక చేసారు. ఈ పాట కోసం హైదరాబాద్ లో ప్రత్యేకంగా ఓ భారీ సెట్ ని సిద్ధం చేసారు. నేటి నుంచే ఆ పాట చిత్రీ కరణ కూడా మొదలవుతుందని సమాచారం. ఇప్పటి వరకూ నభా నటేష్ ఐటం పాటల్లో నటించలేదు. తొలిసారి ఆ రకంగానూ అమ్మడు అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. హీరోయిన్ అవకాశాలు లేని నేపథ్యం లో? మొదలైన ఈ కొత్త జర్నీతోనైనా బిజీ అవుతుందేమో చూడాలి. తెలుగులో చివరిగా డార్లింగ్ చిత్రంలో నటించింది. ఈ సినిమా గత ఏడాది రిలీజ్ అయింది. ఆ తర్వాత మళ్లీ కొత్త ప్రాజెక్ట్ దేనికి సైన్ చేయలేదు.

# ఐకాన్ స్టార్.. 22 ఏళ్ల బ్లాక్ బస్టర్ జర్నీ!

స్టైలిష్ స్టార్ నుంచి నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఐకాన్ స్టార్ వరకు అల్లు అర్జున్ చేసిన సినీ ప్రయాణం ఒక బిగ్ రికార్డ్ అనే చెప్పాలి. స్టైలిష్ స్టార్ నుంచి నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఐకాన్ స్టార్ వరకు అల్లు అర్జున్ చేసిన సినీ ప్రయాణం ఒక బిగ్ రికార్డ్ అనే చెప్పాలి. 2003లో గంగోత్రితో అరంగేట్రం చేసిన బన్నీ, మొదటి సినిమా నుంచే తన ప్రత్యేకతను చాటాడు. తర్వాత వచ్చిన ఆర్య సినిమాతో యూత్ ఐకాన్‌గా నిలిచిన అతడు.. 'బన్నీ', 'దేశముదురు', 'పరుగు', 'ఆర్య 2' లాంటి హిట్ సినిమాలతో తన స్టైల్, డాన్స్, యాక్టింగ్‌కు మాస్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్నాడు. బన్నీ ప్రయాణంలో వేదం, జులాయి, సరైనోడు, దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురములో' వంటి చిత్రాలు నటుడిగా అతన్ని మరో లెవెల్ కు తీసుకు వెళ్లాయి. ఇప్పుడైతే 'పుష్ప' సినిమా అతని కెరీర్‌కు మరింత బూస్ట్ ఇచ్చింది. దర్శకుడు సుకుమార్‌తో కలిసి చేసిన ఈ మాస్ యాక్షన్ డ్రామా రెండు భాగాలుగా తెరకెక్కింది. 'పుష్ప 2: ది రూల్' ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి బన్నీకి పాన్ ఇండియా స్టార్‌డమ్‌ను మరింత పక్కాగా తీసుకువచ్చి అంతే కాకుండా, ఈ సినిమాతో బన్నీ నేషనల్ అవార్డ్ గెలుచుకున్న తొలి తెలుగు నటుడిగా నిలిచాడు. ఇది అతని కెరీర్‌లోనే గోల్డెన్ మైలురాయి. పుష్ప 2 తర్వాత బన్నీ స్పీడ్ మోడ్‌లోకి వెళ్లాడు. ఇంతకాలం ఒకే ప్రాజెక్ట్‌పై ఫోకస్ చేసిన బన్నీ, ఇప్పుడు ఒకేసారి రెండు సినిమాలను ప్లాన్ చేస్తున్నాడు. అట్లీ దర్శకత్వంలో ఓ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్, త్రివిక్రమ్ డైరెక్షన్‌లో ఒక ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా.. రెండూ పాన్ ఇండియా రేంజ్‌లో ప్లాన్ అవుతున్నాయి. రెండు సినిమాలను 2025లో బ్యాక్ టు బ్యాక్ సెట్స్‌పైకి తీసుకురావాలనే తపనతో బన్నీ ముందుకెళు తున్నాడు. ఫ్యాషన్, హ్యాండ్‌సమ్‌నెస్, స్టైల్.. ఇలా. బన్నీ యూత్‌లో మాత్రమే కాదు, ఫ్యామిలీ ఆడియన్స్‌లోనూ మంచి క్రేజ్




సంపాదించుకున్నాడు. గత రెండు దశాబ్దాల్లో బన్నీ చేసిన ప్రయోగాలు, విజయాలు చూసిన అభిమానులకు ఇప్పుడు అతనిలో ఉన్న విజన్ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం బన్నీ పాన్ ఇండియా స్టార్స్‌లో అత్యంత బిజీ హీరోగా ఉన్నాడు. 'పుష్ప' క్రేజ్‌ను నిలబెట్టుకోవడమే కాకుండా.. దాన్ని దాటిపోయే విధంగా ప్రాజెక్ట్స్ ప్లాన్ చేస్తున్నాడు. 22 సంవత్సరాల సినీ ప్రయాణంలో ఎన్నో రికార్డులను సాధించిన అల్లు అర్జున్.. మరో రెండు దశాబ్దాలు కూడా అగ్రస్థానంలోనే ఉంటాడని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. మరి అట్లీ, త్రివిక్రమ్ సినిమాలతో బన్నీ ఇంకెంత ఎత్తుకు చేరుకుంటాడో చూడాలి.

# మహేష్ ఫ్యాన్స్‌కి బిగ్ గుడ్ న్యూస్..!


అంటే సినిమా కచ్చితంగా 2026 చివర్లో లేదా 2027 లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబు గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఏడాది పాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ తర్వాత ఇటీవల రాజమౌళి దర్శకత్వంలో సినిమా షూటింగ్‌కి జాయిన్ అయ్యాడు. హైదరాబాద్‌లో ఒక షెడ్యూల్‌ను పూర్తి చేసిన రాజమౌళి ఇటీవలే ఒడిశాలో రెండో షెడ్యూల్‌ను పూర్తి చేశాడు. మహేష్ బాబు నటిస్తున్న ఈ సినిమాను రాజమౌళి ఎప్పుడు విడుదల చేసేది క్లారిటీ లేదు. కానీ రాజమౌళి గత సినిమాలకు తీసుకున్న టైమ్‌ను చూస్తే మహేష్ బాబు సినిమాకు కూడా కనీసం రెండేళ్లు మేకింగ్‌కు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అంటే సినిమా కచ్చితంగా 2026 చివర్లో లేదా 2027 లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజమౌళి సినిమా కోసం మహేష్ బాబు ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ గ్యాప్ లో మహేష్ బాబు పాత సినిమాలను రీ రిలీజ్ చేస్తున్నారు. అంతే కాకుండా మహేష్ బాబు డబ్బింగ్ చెప్పిన ముఫాసా : ది లయన్ కింగ్ సినిమాను ఆస్వాదిస్తున్నారు. మహేష్ బాబు డబ్బింగ్ చెప్పిన ముఫాసా సినిమాకు తెలుగు



రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున కటౌట్లు ఏర్పాటు చేసిన విషయం తెల్సిందే. ముఫాసా సినిమాకు తెలుగులో మహేష్ బాబు క్రేజ్ కారణంగా మంచి స్పందన దక్కింది. భారీ వసూళ్లు సాధించిన సినిమాగా ముఫాసా హాలీవుడ్ సినిమాల సరసన నిలిచింది. థియేట్రికల్ రిలీజ్‌లో హిట్ అయిన ముఫాసాను ఎప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ చేస్తారా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముఫాసా సినిమాను ఎట్టకేలకు ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు.




# రంగు రంగు రెక్కల సీతాకోక చిలుక..!



బాలీవుడ్ లో కొంతమంది భామలు రెగ్యులర్ గా వార్తల్లో ఉండాలని ఆరాటపడతారు. అలా ఉంటేనే అవకాశాలు వస్తాయన్న ఆలోచన కూడా ఉంటుంది. అందుకే ప్రతి విషయంలో తమ సందడి అందరికి తెలిసేలా చేస్తారు. స్టార్ ఫ్యామిలీ నుంచి వచ్చిన వారైతే ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటారు. మీడియా అటెన్షన్ మొత్తం వారి మీదే ఉండేలా చూసే బాలీవుడ్ స్టార్స్ లో శ్రీదేవి తనయ జాన్వి కపూర్ ఒకరు. వరుస సినిమాలతో సందడి చేస్తున్న అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లోనూ ఉంటుంది. రీసెంట్ గా మిలి సినిమా ప్రమోషన్స్ కోసం మరింతగా చురుగ్గా పాల్గొన్నది జాన్వి. అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కా జాన్వి సినిమా ప్రమోషన్స్ చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా నటించడమే కాదు ప్రమోషన్స్ లో కూడా తను పాల్గొంటూ సినిమాకు సపోర్ట్ గా నిలుస్తుని. మిలి సినిమా తండ్రి బోనీ కపూర్ నిర్మించడం వల్ల సినిమా మీద ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపించింది జాన్వి కపూర్. ఫ్రైడే రిలీజైన మిలి సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అయితే ఆల్రెడీ మళయాళ వర్షన్ చూసిన ఆడియన్స్ కి ఈ సినిమా అంతగా ఎక్కకపోవచ్చు. సినిమా ప్రమోషన్స్ కోసమో లేక రెగ్యులర్ గానో కానీ లేటెస్ట్ గా తన లెహంగా కాస్టూం తో ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది జాన్వి కపూర్.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com